# ఉద్యమాల గడ్డపై.. గులాబీ జెండా




కాంగ్రెస్ సర్పంచ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్, పార్టీలో చేరిన మహిళలతో హరిప్రియ (ఫైల్)

- **శాసించే స్థాయికి ఎదిగిన బీఆర్ఎస్**
- **56 వేల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ**

ఇల్లెందు, నవంబర్ 23: ఇల్లెందు నియోజకవర్గం ఉద్యమాలకు ఊపిరిలూదింది. ఒక నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం దశాబ్దాలుగా పోరుకొనసాగింది. కమ్యూనిస్టులు, నక్సలైట్ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశారు. నియోజకవర్గంలో ఆందోళనలు కొనసాగాయి. తెలంగాణలో సుధీర్ఘంగా 15 ఏళ్లు హింసకు తావు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం జరిగింది. ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాల్లో రక్తపుటేరులు పారాయి. కానీ అందుకు భిన్నంగా తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించి కేసీఆర్ కొత్త చరిత్రను లిఖించారు. సువర్ణాధ్యాయానికి నాంది పలికారు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్ లైన్‌తో జరిగిన అహింసాయుత పోరులో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారంతో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ రూ.3002 కోట్లతో నియోజకవర్గంలో పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చేపట్టారు. నియోజకవర్గానికి ఇంత పెద్ద ఎత్తున నిధులు విడుదల కావడం ఇదే ప్రథమం. చరిత్ర కూడా.

**ఆమె ఒక సైన్యంగా..**

సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్న నియోజకవర్గంలో బీఆర్ఎస్ తన ఎదుగుదలకు పునాదులు వేసుకుంటూ ఉద్యమాల గడ్డపై ఉరుముతున్నది. 2018లో ఎమ్మెల్యేగా ఎన్నికైన హరిప్రియ అనంతరం జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలను మట్టి కరిపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే ఒక మహిళా ఎమ్మెల్యే అయిన హరిప్రియ ముందు అనేక సవాళ్లు ఎదురవుతున్నా ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. అనేక అవమానాలు, అడ్డంకులు. వాటన్నీటిని దాటుకుంటూ కేసీఆర్ మార్గనిర్ధేశంలో కదులుతూ పార్టీకి జవజీవాలు నింపుతున్నారు. ఆమే ఒక సైన్యంగా తనదైన శైలిలో పార్టీ నాయకత్వానికి దిశ నిర్ధేశం చేస్తూ కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించింది. అన్ని ఎన్నికలను సవాలుగా తీసుకొని ప్రజా ప్రతినిధులను గెలిపించుకున్నారు. అన్ని తానై నియోజకవర్గంలో తెలంగాణ తెగువ గల ఒక సైన్యాన్ని తయారు చేసుకున్నారు.

**శాసించే స్థాయికి ఎదిగిన బీఆర్ఎస్**

ఏజెన్సీలో నామ మాత్రంగా ఉన్న బీఆర్ఎస్ ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి చేరుకున్నది. 72.54 శాతం ప్రజా ప్రతినిధులను కలిగిన ఏకైక పార్టీగా ఎదిగేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి మరువలేనిది. నియోజకవర్గంలోని 56 వేల సభ్యత్వం కలిగిన ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## స్వార్థపరులకు వ్యతిరేకంగా ప్రజలున్నారు



కొంత మంది స్వార్థ పనులు ఐదేళ్లు పార్టీ ద్వారా లబ్ధి పొంది తీరా ఎన్నికల సమయంలో పార్టీ మారారు. స్వార్థపరులను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కేవలం వ్యక్తిగత లాభం కోసం మాత్రమే పార్టీ మారారు. వారిని ప్రజలు విశ్వసించడంలేదు. రానున్న రోజుల్లో పశ్చాత్తాపపడక తప్పదు.పార్టీలో చేరిన నాటి నుంచి బీఆర్ఎస్ బలోపేతానికి ముందుగా ప్రాధాన్యత నిచ్చాను. పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. ఆ దిశగా వెళ్ళాను. నియోజకవర్గంలో 56వేల మంది బీఆర్ఎస్ సైనికులు ఉన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా పార్టీ వెనుకే ఉన్నారు.

**- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్**

## అభివృద్ధి చేసిన వారిని ప్రజలు వదులుకోరు



అధిక సంఖ్యలో సభ్యత్వం కలిగిన పార్టీ ఈ ప్రాంతలో ఏది లేదు. ప్రజలకు ఒక మాట ఇచ్చారంటే అది నెరవేర్చే వరకూ పార్టీ అధినాయకత్వం విశ్రమంచదు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పటా కాపాడుకుంటున్నా రు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే హరిప్రియకు దక్కుతుంది. అభివృద్ధి చేసిన వారిని ఎవరూ వదులుకోరు.

**- మడత వెంకట్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్**

## అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్న జనం



ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో వందల మంది ప్రజలు, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. పార్టీ అధినేత కేసీఆర్, ఎమ్మెల్యే చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతు పార్టీలో చేరుతున్నారు. 56వేల పార్టీ సభ్యత్వం ఉన్న బీఆర్ఎస్ ఒక క్రమ శిక్షణ, నిబద్దత కలిగిన పార్టీ. అందుకే ప్రజలు రెండుసార్లు అండగా ఉంటున్నారు. ఈ సారి కూడా ఆశీర్వదిస్తారు.

**- శీలం రమేశ్, పార్టీ మండల అధ్యక్షుడు**

## ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పోలారపు పద్మ

ఇల్లెందు రూరల్, నవంబర్ 30: ఎయిడ్స్‌కు మందులేదని నివారణ ఒక్కటే మార్గమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ది గాడ్ మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ' సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో ఎయిడ్స్, టీబీ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న వ్యాధుల్లో ఎయిడ్స్, టీబీ ఒకటన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోల్ సొసైటీ కోఆర్డినేటర్ జే సోమయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అకాడమిక్ కోఆర్డినేటర్ శేఖ ర్, ఇంద్రాణి, రమేశ్, సురేందర్, రాజు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టేకులపల్లి, నవంబర్ 23: పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొమ్మిదో మైలుతండా గ్రామానికి చెందిన గుగులోత్ నవీన (30) ఈ నెల 18వ తేదీ రాత్రి మద్యం తాగి ఇంటికొచ్చాడు భార్యతో గొడవపడి క్షణికావేశంలో పురుగు మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతిచెందాడు. మృతుడి భార్య కల్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# ఓటు అడిగే హక్కు నాకే ఉన్నది

**పార్టీతోనే వ్యక్తులకు గౌరవం**

**బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్**





ఇల్లెందు రూరల్: పార్టీలో చేరిన వారితో ఎంపీ వద్దిరాజు, ఇల్లెందు: మాట్లాడుతున్న మడత వెంకట్‌గౌడ్, టేకులపల్లి: కారుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 23: ప్రజలకు సంక్షేమం, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వారికే ఓటు అడిగే హక్కు ఉందని, ఎన్నికల్లో గెలిచేది, నిలిచేది బీఆర్ఎస్సేనని బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం, పాత పూసపల్లి గ్రామాల్లోని 250 కుటుంబాలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న పాలనను దేశం మొత్తం కొనియాడుతుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజాసంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక సీఎం మన కేసీఆర్ అన్నారు. ప్రత్యర్థులు ఎన్ని అవాకులు చెవాకులు పేలినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణను నిలిపిన ఘన త సీఎం కేసీఆర్‌ది అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, హరిసింగ్‌నాయక్, తోత్ల, మండల ప్రధాన కార్యదర్శి రేణుక, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఘాజీ పాల్గొన్నారు.

**కేసీఆర్ పాలనే పారదర్శకతకు నిదర్శనం**
**- ఎంపీ వద్దిరాజు**

ఇల్లెందు రూరల్, నవంబర్ 23: ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలిస్తున్న పాలన పారదర్శతకు నిదర్శ



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

మని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గురువారం జేకే కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వట్టికూటి ప్రసాద్ ఎంపీ రవిచంద్ర సమక్షంలో పార్టీలో చేరారు. ఎంపీ మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో అగ్రగామిగా ఉందన్నారు. ప్రజాసంక్షేమ పాలన కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, సర్పంచ్ భూక్యా నందు నాయక్, నాయకులు వాంకుడోత్ మల్సూర్, గుగులోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 23: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్ గెలుపు కోసం గురువారం మండలంలోని బొమ్మనపల్లి, బోడు, కొప్పురాయి, ఒడ్డుగూడెం, రాజారాం తండి, లక్ష్మీపురం, సీతారాంపురం స్టేజీ, సులానగర్ గ్రామాల్లో నాయకులు, మహిళా సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎంలు చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, మహిళా నాయకురాలు ఆమెడ రేణుక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**పార్టీతోనే వ్యక్తులకు గౌరవం.. మడత**

ఇల్లెందు, నవంబర్ 23: బీఆర్ఎస్ పార్టీ సామాన్యులకు గౌరవమిచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్తే ఎన్నికల సమయంలో అమ్ముడు పోయారని, అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మడత వెంకట్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని 19, 20, 21వ, వార్డులో ఎమ్మెల్యే హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టిన చెతికి సున్నం పెట్టిన చందంగా కొంత మంది కౌన్సిలర్‌లు పార్టీని మోసం చేశారన్నారు. ఇప్పటికైనా తమ తప్పు తెలుసుకొని తిరిగి రావాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి సరిత, నాయకులు కోటయ్య, రవినాయక్, కోటేశ్వరరావు, నారాయణ, రవిశంకర్, పగడాల చందు, మురళి, సుమన్, మధు, మునాఫ్, కమల్ కోరి, భరత్, రమేశ్ పాల్గొన్నారు.